నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
04.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

## మేటి హైదరాబాద్

మెర్సర్స్ వరల్డ్‌వైడ్ క్వాలిటీ ఆఫ్ లివింగ్ (జీవన నాణ్యత)-2023 నివేదికను డిసెంబర్ 11న విడుదల చేశారు. దీనిలో భారతదేశంలోని హైదరాబాద్ 153వ స్థానంలో నిలిచింది. పుణె 154, బెంగళూరు 156, చెన్నై 161, ముంబై 164, కోల్‌కతా 170, ఢిల్లీ 172వ ర్యాంకులతో హైదరాబాద్ తర్వాత నిలిచాయి. ఆస్ట్రియా రాజధాని వియన్నా మొదటి స్థానంలో ఉండగా జ్యూరిచ్ (స్విట్జర్లాండ్) 2, ఆక్లాండ్ (న్యూజిలాండ్) 3, కొపెన్‌హెగెన్ (డెన్మార్క్) 4వ ర్యాంకుల్లో ఉన్నాయి. ఆఫ్రికా నగరాలు ఎన్‌జామినా (చాద్) 236, బాంగు (సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్) 239, ఖర్తోమ్ (సూడాన్) 241 ర్యాంకులతో అట్టడుగున నిలిచాయి.

# అ'లా' ఇష్టపడ్డారు.. ఇ'లా' చదివారు

## క్లాట్ ర్యాంకర్స్ సక్సెస్ వాయిస్

ఇంజినీరింగ్ లేదా మెడిసిన్ అని ఎక్కువగా వినిపించే తెలుగు రాష్ట్రాల్లో CLAT పట్ల మక్కువ పెరుగుతుంది. ఈ పరీక్ష ద్వారా 24 నేషనల్ లా యూనివర్సిటీలు అడ్మిషన్స్ తీసుకుంటాయి. CLAT ద్వారా అడ్మిషన్స్ జరిగే లా కాలేజీల్లో నంబర్-1గా NLSIU బెంగుళూరు, నంబర్-2గా NALSAR గుర్తింపు పొందాయి. Abhyaas Law Prep విద్యార్థులు పై కాలేజీలతో పాటు WBNUJS Kolkatta వంటి టాప్ కాలేజీల్లో సీట్లు సాధించారు. వారి సక్సెస్ స్టోరీస్ వారి మాటల్లో..



### డాక్టర్ కావాలనే ఆలోచనలకు భిన్నంగా



– సాయి హృదయ
NLSIU Bangalore

- మాది నిజామాబాద్. అమ్మా నాన్న డాక్టర్లు. డాక్టర్ పిల్లలు డాక్టర్ కావాలనే ఆలోచనలకు భిన్నంగా వెళ్లాలనుకున్నాను. తల్లిదండ్రులు నా ఇష్టాన్ని గౌరవించి మంచి కోచింగ్ ఇవ్వాలని ఇంటర్నెట్‌లో వెతికి Gyanville అకాడమీలో చేర్పించారు.
- నాన్న ఎయిమ్స్‌లో చదివారు కాబట్టి నేను కూడా నంబర్ వన్ కాలేజీలో సీటు తెచ్చుకోవాలని ప్రయత్నించాను. CLATలో కేటగిరీ ర్యాంక్ 1 తెచ్చుకొని, నేషనల్ లా కాలేజీ బెంగుళూరులో సీటు సాధించాను.

ప్రిపరేషన్

- మొదటి ప్రయత్నంలో సీటు తెచ్చుకోవాలని తల్లిదండ్రులు ప్రోత్సహించారు. క్లాసులు, స్టడీ అవర్స్ ఉపయోగించుకున్నాను. ఎప్పుటికప్పుడు టీచర్లతో చర్చిస్తూ, మాక్ పరీక్షలను అనాలిసిస్ చేసుకున్నాను. ఇంక్రిమెంటల్ మార్కులు పెంచుకున్నాను.
- CLATకు రీడింగ్ స్కిల్స్ చాలా అవసరం. ఫిక్షన్, నాన్ ఫిక్షన్, వివిధ రకాల పుస్తకాలు చదవడం ఎంతో ఉపయోగపడింది. నా కలల న్యాయ విశ్వవిద్యాలమైన 'హార్వర్డ్ ఆఫ్ ఆసియా' అని పిలిచే NLSIU బెంగుళూరులో సీటు సాధించాను.
- ఇంటర్‌లో MEC చదివాను. ఫస్టియర్ 98 శాతం మార్కులతో పాసయ్యాను. సెకండియర్‌లో అంత కంటే ఎక్కువ మార్కులు తెచ్చుకునే ప్రయత్నం చేస్తాను.

### లా అంటే ఇష్టంతో..



– రాహుల్ రాగం
NLSIU Bangalore

- మాది పెద్దపల్లి జిల్లాలోని మంథని. పిల్లలు ఏది చదివినా ఇష్టంగా చదవాలని మా నాన్నగారు నమ్ముతారు. అందుకే అన్న ఐఐటీలో చదువుతున్నాడని, అందరూ నన్ను ఇంజినీరింగ్ చదవమని సలహా ఇచ్చారు. అయినా నాకు నచ్చిన లా కోసం Gyanville క్యాంపస్‌లో చేరాను.

ప్రిపరేషన్

- నా చుట్టూ ఉన్న వారి లాంగ్వేజ్ స్కిల్స్‌ను చూసి భయపడకుండా, మొదట ఇంగ్లిష్ వ్యాసాలను సులువుగా చదవడం నేర్చుకొన్నాను. రీడింగ్ ఎలా చెయ్యాలనే విషయంలో మెళకువలు తెలుసుకున్నాను. ఆ తర్వాత ప్రతి సబ్జెక్టు, ప్రతి ప్రశ్నని ఒక స్ట్రాటజీతో చదివాను. మార్కులు ఎక్కడ తగ్గుతున్నా.. వాటిని టీచర్లతో చర్చించి, వాళ్లు చెప్పిన సలహాలు పాటించాను. అలా రెండేళ్ల CLAT జర్నీ సాగింది.

నా సలహా

- అనుకున్నది సాధించే వరకు మనల్ని మనం ఇంప్రూవ్ చేసుకుంటూ సాగాలి. టీచర్ల సలహాలు, సూచనలు పాటించాలి. గత వారం పర్ఫామెన్స్ కంటే ఈ వారం పెంచుకోవాలనే పట్టుదల ఉండాలి. బలహీనతలను తెలుసుకొని వాటిని ఎలా అధిగమించాలో టీచర్లను అడిగి తెలుసుకోవాలి.

### పదో తరగతి నుంచే ఆసక్తి



– దీప్ర
NLSIU Bangalore

- పదో తరగతి నుంచి నాకు లా కెరీర్ పట్ల ఆసక్తి ఉంది. ఇంటర్ నుంచే ప్రిపరేషన్ స్టార్ట్ చేశాను. కోచింగ్ ఎంచుకున్నప్పుడు ఆఫ్‌లైన్ తరగతుల పట్ల ఆసక్తి చూపాను. తల్లిదండ్రులు ఎంతో సహకరించారు.

ప్రిపరేషన్

- ప్రతి నెలా విడుదలయ్యే జనరల్ నాలెడ్జ్ బుక్‌లెట్‌ని బాగా చదివాను. ఎప్పటికప్పుడు డౌట్స్‌ను టీచర్లను అడిగి క్లారిఫై చేసుకున్నాను. స్పెషల్‌గా లీగల్ అండ్ క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ ఫ్యాకల్టీ ఇచ్చే క్రిటికల్ ఫీడ్‌బ్యాక్ ఎంతో ఉపయోగపడింది. వారు తప్పులను సరిదిద్దేవారు. మాక్ ఎగ్జామ్స్ ఎంతో సీరియస్‌గా రాశాను.
- అమ్మ కార్పొరేట్ జాబ్ వల్ల సిటీలో పెరిగాను. లాంగ్వేజ్ స్కిల్స్ ఉండటం ఉపయోగపడింది. తల్లిదండ్రుల సపోర్ట్, అండ్ టీచర్స్ గైడెన్స్ వల్ల బెంగళూరులో సీటు సాధించగలిగాను.

### లాయర్‌గా రాణించాలని



– శివాని రెడ్డి
నల్సార్

- మ్యాథమెటిక్స్, సైన్స్ సబ్జెక్టులపై పెద్దగా ఇష్టం లేదు. దీంతో లా ని కెరీర్‌గా ఎంచుకున్నాను.

ప్రిపరేషన్

- ది హిందూ న్యూస్‌పేపర్‌ను చదివాను. నోట్స్ ప్రిపేర్ చేసుకునేదాన్ని. రోజూ కాలేజీలో ఇచ్చే వార్తాపత్రికల్లో చదవాల్సిన టాపిక్ లిస్టును క్షుణ్ణంగా పరిశీలించి, మాక్ ఎగ్జామ్స్, అనాలిసిస్‌పై ఎక్కువ ఫోకస్ చేశాను. రీడింగ్ స్పీడ్ ఎక్కువగా ఉండటం వల్ల ఇంగ్లిష్ ప్యాసేజ్‌లు, వార్తాపత్రికలు సులభంగా చదివాను. న్యాయవాద వృత్తిలో అంచెలంచెలుగా ఎదిగి, న్యాయం అందరికి అందుబాటులోకి తేవడమే లక్ష్యం.

నా సలహా

- రీడింగ్ స్పీడ్‌పై ఫోకస్ చెయ్యాలి. చదివింది క్షుణ్ణంగా అర్థం చేసుకోవాలి.

### సివిల్ జడ్జి అవుతాను



– లోహితాక్ష్, నల్సార్

– నాన్న సాఫ్ట్‌వేర్ ఇంజినీర్, అమ్మ టీచర్. కానీ నాకు మొదటి నుంచి న్యాయవాద వృత్తి పై మక్కువ ఎక్కువ. జనరల్ నాలెడ్జ్‌పై మొదటి నుంచి శ్రద్ధ పెట్టాను. తక్కువ వెయిటేజీ ఉన్న క్వాంటిటేటివ్ సెక్షన్ మీద కూడా ఫోకస్ చేశాను. మాక్ ఎగ్జామ్స్‌లో పర్ఫామెన్స్‌లో కన్సిస్టెన్సీ మెయింటైన్ చేశాను. రోజూ కనీసం నాలుగు గంటలు చదివాను.

### లాయర్ వృత్తి అంటే ఇష్టం



– సీతారామ్, నల్సార్

- మొదటి నుంచి న్యాయవాద వృత్తి అంటే ఇష్టం. అందుకే ఇంటర్‌తో పాటు క్లాట్‌కు ప్రిపేరయ్యాను. అభ్యాస్ క్లాసులు, మెటీరియల్, మాక్ ఎగ్జామ్స్ ఎంతో ఉపయోగపడ్డాయి. రెగ్యులర్‌గా మాక్ పరీక్షలు రాశాను. మాక్ పరీక్షల్లో కన్సిస్టెంట్ పర్ఫామెన్స్ కోసం ప్రయత్నించాను. CLAT పేపర్‌లోని అన్ని సెక్షన్లపై నాలెడ్జి పెంచుకున్నాను.
- CLAT కోసం రీడింగ్ స్కిల్స్, ఫౌండేషన్ స్ట్రాంగ్‌గా ఉండటం అవసరం. లిటిగేషన్ వైపు వెళ్లాలనుకుంటున్నాను.

### డిబేట్స్, డిస్కషన్స్ అంటే ఇష్టం..



– సమైఖ్య, నల్సార్

- నాన్న సెల్ఫ్ ఎంప్లాయిడ్. అమ్మ మీ సేవలో పనిచేస్తుంది. నాకు లా చదవాలని ఉంది అనగానే వారు ప్రోత్సహించారు. అందరు చేసే దాని కంటే భిన్నంగా చదవాలని ఉండేది. దాంతో పాటు మొదటి నుంచి ఏ విషయంలోనైనా నా ఒపీనియన్ చాలా క్లియర్‌గా తెలియచేసే దాన్ని. ఆర్గ్యుమెంట్స్, డిబేట్స్, డిస్కషన్స్ అంటే ఇష్టం. అందుకే లా కోర్స్ తీసుకున్నాను.

ప్రిపరేషన్

- క్లాసులో లెసన్స్‌తో పాటు, ఇతర టాపిక్స్‌ను ఫ్రెండ్స్‌తో డిస్కస్ చేశాను. వారు అప్రోచ్ చేసే విధానం, నేను చేస్తున్నది కంపేర్ చేసుకోవడం వల్ల రీడింగ్, రీజనింగ్‌లో ఎంతో ఉపయోగపడింది. లా పూర్తయిన తర్వాత న్యాయం అందరికి అందుబాటులో ఉండేందుకు కృషి చేస్తాను.

నా సలహా

- CLATలో అన్ని సబ్జెక్ట్స్ ముఖ్యం. టీచర్స్ చెప్పినట్టు ఒక స్ట్రాటజీతో ప్రిపేర్ కావాలి. బలహీనతలను తెలుసుకొని వాటిని అధిగమించాలి. అన్ని సెక్షన్లపై ఫోకస్ చేయాలి.

### న్యాయ విద్య తగినదని..

- నాకు సోషియాలజీ, హ్యూమానిటీస్ అంటే ఇష్టం. ఆ విషయాలపై ఉన్న కెరీర్‌లో గల అవకాశాలను పరిశీలిస్తే న్యాయ విద్య తగినదని అనిపించింది.
- నాన్న మెడికల్ రిప్రజెంటేటివ్, అమ్మ గృహిణి. లా చదవడానికి వారు ప్రోత్సహించారు.

ప్రిపరేషన్ : అభ్యాస్ లా ప్రెప్ మెటీరియల్ చాలా సునాయాసంగా అర్థమయ్యే విధంగా ఉంది. పత్రిక పఠనం, మాక్ ఎగ్జామ్స్ రాయడం, అనాలిసిస్ చాలా ఉపయోగపడ్డాయి.

నా సలహా: CLATకు ప్రిపేరయ్యే వారు ఎన్ని మాక్ ఎగ్జామ్స్ రాస్తే అంత మంచిది. మనం చదివింది గుర్తుందా లేదా అని తెలుసుకోవడానికి ఉపయోగపడుతుంది .



– వైష్ణవి, నల్సార్